గంభీరావుపేట: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు

ఎల్లారెడ్డిపేట: హరిదాస్‌నగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రుద్రంగి : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న సెస్ డైరెక్టర్, బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఘనంగా విజయ్ దివస్

- **ఊరూరా తెలంగాణ తల్లి, అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు**

జిల్లాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల నేతలు విజయ్ దివస్‌ను పురస్కరించుకుని అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జై కేసీఆర్, జై తెలంగాణ అంటూ నినదించారు.

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 9: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలోని సకల జనుల సమ్మతితో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారంలో ఉన్నామన్న అహంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి ఏర్పాటు చేస్తుందన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలందరి పక్షాన బీఆర్‌ఎస్ తెలంగాణ తల్లి రూపం మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నాలుగేండ్ల తరువాత రాబోయే బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ఎదుట ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ కౌన్సిలర్లు, అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములవాడ, డిసెంబర్ 9: వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు పార్టీ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అప్పటి కేంద్రం మెడలు వంచారన్నారు. ఇక్కడ మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, మండలాధ్యక్షుడు గొస్కుల రవి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కుమ్మరి శ్రీనివా స్, గడ్డం హన్మాండ్లు, ప్రసాద్‌రావు, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, ఏశ తిరుపతి, నరాల దేవేందర్, కటకం మల్లేశం, వెంగళ శ్రీ కాంత్ గౌడ్, అంజని కుమార్, సత్యనారాయణ రెడ్డి, వాసాల శ్రీనివా స్, పిట్టల వెంకటేశ్, చేపూరి రవీందర్, వాసాల శ్రీనివాస్, లిక్కిడి మ హేందర్, అంజద్‌పాషా, సోమినేని బాలు, పోతు అనిల్ కుమార్, చీటి రాధాకిషన్‌రావు, వెంకట్‌రెడ్డి, పైడి శ్రీనివాస్, ప్రేమ్‌చారి ఉన్నారు.

గంభీరావుపేట, డిసెంబర్ 9 : 14 ఏళ్లపాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాటు చేసిన ప్రగతిని ఎవరూ మరచిపోలేరని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి సోమవారం స్థానికులతో కలిసి పూలమాలలు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలోని కొత్తబస్టాండ్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేసి పాలాభిషేకం చేశా రు. కార్యక్రమా ల్లో సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంద్యాడపు రాజు, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, అహ్మద్, లింగన్నగారి దయాకర్‌రావు, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, వెంకటియాదవ్, వహీద్, లింగంయాదవ్, ఎగదండి స్వామి, శివయ్య, దేవేందర్, వెంకటస్వామిగౌడ్, అభిలాశ్, ఎగదండి రవి ఉన్నారు.

కోనరావుపేట, డిసెంబర్ 9: కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, నేతలు కచ్చకాయల మహేశ్, ఆరె మహేందర్, మందాల శ్రీనివాస్, గంగసాని రమణరెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 8: మండలంలోని హరిదాస్‌నగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి, అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ దీక్షను చేపట్టి న తర్వాతే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రకటించిందని గుర్తు చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, డైరెక్టర్ ఎన్వీ నర్సింహారెడ్డి, నాయకులు అందె సుభాష్, ఎన్గందుల నర్సింలు, అప్సరున్నీసా, చందనం శివ, ఎడ్ల లక్ష్మణ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, సుధాకర్‌రావు, సింగారం దేవరాజు, భూక్యా శంకర్‌నాయక్, పందిళ్ల నాగరాణి, ఎన్గందుల అనసూయ తదితరులున్నారు.

రుద్రంగి, డిసెంబర్ 9: మండల కేంద్రంలో విజయ్ దివస్‌లో భాగంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, తలారి నర్సయ్య, చెప్యాల గణేశ్, దుబ్బ రవి, మేకల రాజేందర్, రాందాస్, ఉప్పులూటి గణేశ్, గెంటె ప్రశాంత్, గొళ్లెం నర్సింగ్, దయ్యాల నారాయణ, సింగారపు గంగారెడ్డి, ఆకుల గంగాధర్, దయ్యాల పెద్దులు, గణేశ్, నరేశ్, వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 9: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు మండల బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భోంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు కొమ్ము బాలయ్య, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచులు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, శాడా శ్రీనివాస్, చెవుల మల్లేశం, జాంగీర్ రాచమడుగు సంతోష్‌రావు, గూడూరి భరత్, శీలం స్వామి,

వేములవాడ : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ వైర్‌పర్సన్ మాధవి, నాయకులు మనోహర్ రెడ్డి, నాయకులు

అన్వర్, ఎండీ నవాజ్, బాలయ్య, మధు, మహిళా నాయకులు కంచం మంజుల సావిత్రి, స్వర్ణ లత, నవీన, మిడిదొడ్డి షేరయ్య యాదగిరి, భూమయ్య, ముక్క మల్లయ్య, భిక్షపతి, రాజు, గణేశ్, గుణశేఖర్ దేవరాజు, మహేశ్ నాయకులున్నారు.

చందుర్తి, డిసెంబర్ 9: నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపం తెలంగాణ తల్లి అని అలాంటి తల్లి ప్రతిరూపాన్ని మార్చడం తీవ్ర ఆక్షేపణీయమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఇక్కడ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు బైరగోని రమేశ్, దుమ్ము ఆనంద్, పెగ్గర్ల రమేశ్‌రావు, మేకల పరశురాములు, కమలాకర్ రావు, మాదాసు ప్రసాద్, బత్తుల కమలాకర్, పులి మనోహర్, బొడిగె అనిల్‌గౌడ్, పరశురాములు, గంద్ర లక్ష్మణ్‌రావు, పోతరాజు నగేశ్, ఎండీ సమీర్, గడ్డం సాయికుమార్, ఎండీ షారుఖ్, మద్దిరాల భరత్, శేఖర్‌రావు, మారపాక మధు, కుంటయ్య కిషన్, గసిగంటి పరుశురాములున్నారు.

వీర్నపల్లి , డిసెంబర్ 9: మండలంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్ నాయక్, నేతలు చాంద్‌పాషా, శ్రీరామ్ నాయక్, రవి, భాస్కర్, రఫీ, దేవరాజు, ఉస్మాన్, అజయ్, అనుదీప్, రాజాం ఉన్నారు.

వేములవాడ రూరల్, డిసెంబర్ 9 : వేములవాడ మండలం సంకెపల్లిలో వేములవాడ అర్బన్ బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్పుతో కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మబాబు, మాజీ సర్పంచ్ వెంకటరమణరావు, మాజీ డైరెక్టర్లు శ్రీనివాస్, నరేశ్, గ్రామాధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 9 : కేసీఆర్ చేసిన దీక్షా దివస్ ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పొత్తూరు గ్రామంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, నాయకులు గొడిసెల జితేందర్ గౌడ్, మీసరగండ్ల అనిల్, కట్ట వెంకట్‌రెడ్డి, ఉడుతల వెంకన్న, గొట్టెపర్తి పరశురాం, సాదుల్, సలీం, శ్రీనివాస్,రఘు,తిరుపతి, తదితరులున్నారు.

తంగళ్లపల్లిలో తెలంగాణ తల్లి అంబేద్కర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ : సెస్ చైర్మన్ చిక్కాల

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 9 : నాటి ఉద్యమ రథసారథి, నేటి తెలంగాణ జాతిపిత కేసీఆర్‌తోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనివార్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని సెస్ చైర్మన్ చి క్కాల రామారావు అన్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలో పార్టీ పిలుపు మేరకు తెలంగాణ తల్లి ఫ్లెక్సీ చిత్రంతోపాటు అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేసీఆర్ తెలంగాణ కోసం ప్రత్యేక పార్టీ పెట్టి 14 ఏండ్లు నిర్విరామంగా ఉద్యమాన్ని నడిపించారన్నారు. అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించిన కేసీఆర్ ఆమరణ దీక్షతోనే ఢిల్లీ దిగి వచ్చిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ రావడంతో కేసీఆర్ ఆనవాళ్లు చెడగొట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ తల్లిని మార్చడం చేస్తున్నారన్నారు. తెలంగాణ వాదులు దీన్ని హర్షించరన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, జక్కుల నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ పూసపెల్లి సరస్వతి, కోడం సంధ్యారాణి, బండి జగన్, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మదన్, సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్‌కుమార్, క్యారం జగత్, కొత్త సంతోష్, కిష్టారెడ్డి, ఏసిరెడ్డి రాంరెడ్డి, కుంటయ్య, శివజ్యోతి, అమర్‌రావు, అబుబకర్, ప్రసాద్, అనిల్, కందుకూరి రామాగౌడ్, వెంగల రమేశ్, మోహన్‌రెడ్డి, ఆగంరావు, దుర్గాప్రసాద్, రాజేశ్వర్‌రావు, తదితరులున్నారు.

ఇల్లంతకుంట : మండల కేంద్రంలో తెలంగా తల్లి విగ్రహానికి పూల మాలవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేములవాడ రూరల్: సంకెపల్లిలో తెలంగాణతల్లి, అంబేద్కర్ విగ్రహం వద్ద నినదిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోనరావుపేట : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు, నేతలు

చందుర్తి : అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకంచేసున్న బీఆర్‌ఎస్ నాయకులు

వీర్నపల్లి : తెలంగాణ తల్లి, అంబేద్కర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బాధితులకు సత్వర న్యాయానికే 'గ్రీవెన్స్ డే'

తెలంగాణ చౌక్, డిసెంబర్ 9 : ప్రతి ఫిర్యాదుపై బాధితులకు సత్వర న్యాయం అందించడానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎస్పీ స్వయంగా అందుబాటులో ఉండి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్‌చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 9: చిన్నారులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా కరాటే సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కటా విభాగం, స్పారింగ్ తదితర విభాగాల్లో మంచి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ మాస్టర్లు నాగుల కనకయ్య, సమ్మయ్య తదితరులున్నారు.

చిన్నారుల సృజనాత్మకతలో ఉపాధ్యాయులు కీలకం

ముస్తాబాద్, డిసెంబర్ 9 : చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని హెచ్‌ఎం రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో పాఠశాల పేరును నిలిపేలా కృషి చేసిన ఉపాధ్యాయుడు రాజ్ మహమ్మద్‌ను సన్మానించి అభినందించారు. బాలికల పాఠశాల విద్యార్థి, గంప మైథిలీ 'వాతావరణ కాలుష్యంతో సహజవాయు తయారీ' విషయంపై రూపొందించిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికవడంపై ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రీమతి, వీరస్వామి రాజేంద్రప్రసాద్, జోత్స్న, ఎల్లారెడ్డి, జ్యోతి, రాణి, శంకరయ్య, గోవర్ధన్, లక్ష్మణ్, దామెర శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు అంకం రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల వేతనం పెంచాలి

ముస్తాబాద్, డిసెంబర్ 9 : ఆశ కార్యకర్తల నెల వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని కోరుతూ పోతుగల్ పీహెచ్‌సీ వైద్యాధికారులు హఫీజా, గీతాంజలికి సోమవారం ఆశ కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఆశ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించిలని లేనిఎడల పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈనెల 10న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గోవుల తరలింపులో ముగ్గురిపై కేసు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 9: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి మూడు డీసీఎం వ్యాన్లలో గోవులను తరలించిన ఘటనపై పోలీసులు విచారణ చేశారు. వ్యానులో ఆవులకు ఇబ్బంది కలిగేలా కుక్కి వాటిని సిద్దిపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో తంగళ్లపల్లిలోని తాడూరు చౌరస్తా వద్ద పట్టుకుని వ్యాన్లను సీజ్ చేశారు. డీసీఎం వ్యానులో ఉన్న ఆవులను వేములవాడలోని తిప్పాపూర్ గోశాలకు తరలించారు. మూడు డీసీఎం వ్యాన్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

నేటి నుంచి రాజన్న ఆలయంలో గీతా జయంత్యుత్సవాలు

వేములవాడ టౌన్, డిసెంబర్ 9 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం నుంచి గురువారం వరకు గీతా జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. మూడు రోజులపాటు ఆలయ గర్భగుడిలో స్వామివారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గీతాహోమం, గీతా ప్రవచనాలు ఘనంగా నిర్వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో మండల వాసికి జాతీయ పురస్కారం

ఇల్లంతకుంట, డిసెంబర్ 9 : ఆంధ్రప్రదేశ్ ఒంగోలు జిల్లాలోని మార్కాపురంలో గ్లోబల్ ఫౌండేషన్, ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేసినందుకు మండలంలోని ముస్కానిపేట గ్రామ వాసి తునికి తిరుపతికి శనివారం జాతీయ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత తిరుపతి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న కవితా సమ్మేళనాలకు వెళ్లడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కడుపు నొప్పితో యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, డిసెంబర్ 9: మండలంలోని కొత్తపల్లికి చెందిన షేక్ ముస్తాక్ (18) కడుపునొప్పితో సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు, ముస్తాక్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడని, గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడి కడుపుకు బలమైన గాయమైందన్నారు. దీంతో కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడని, నొప్పి భరించలేక ఉదయం ఇంటి నుంచి వెళ్లి గ్రామ శివారున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు తెలిపారు. ముస్తాక్ తండ్రి షేక్ రఫీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

ముస్తాబాద్, డిసెంబర్ 9 : బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు. మండలంలోని చిప్పలపల్లికు చెందిన జంగిటి కిషన్-భాగ్యమ్మ కుమారుడు సాయి (19) గూడెం గ్రామానికి జేసీబీ డ్రైవర్‌ను తీసుక రావడానికి ద్విచక్ర వాహనంపై సోమవారం రాత్రి వెళుతుండగా గ్రామ శివారులోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో బైక్ అదుపుతప్పి, చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయికి తీవ్రగాయాలు కాగా సిరిసిల్ల దవాఖానకు తరలించే క్రమంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాయి తండ్రి కొంతకాలంగా గల్ఫ్ దేశం వెళ్లాడు. జంగిటి కిషన్ భాగ్యమ్మకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు సాయి ఉన్నాడు. సాయి మృతిపై గ్రామంలో విషాదం నెలకొంది.

సిబ్బంది లేక ఆవు మృతి చెందిందని ఆందోళన

ముస్తాబాద్, డిసెంబర్ 9 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల డాక్టర్, సిబ్బంది లేక పాడిరైతు బొమ్మెల ఎల్లారెడ్డికి చెందిన గర్భంతో ఉన్న ఆవు మృతి చెందిందని బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామితోపాటు రైతులు సోమవారం పశువైద్యశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పశు వైద్యుల నిర్లక్ష్యంతో రైతు బొ మ్మెల ఎల్లారెడ్డికి చెందిన గర్భంతో ఉన్న ఆవు ఆదివారం మరణించిందన్నారు. ఇన్‌చార్జి డాక్టర్‌ని వివరణ అడిగితే ఆమె పొంతన లేని సమాధానం చెప్పడంతో వైద్యుల నిర్లక్ష్యంపై సంబంధిత జిల్లా అధికారులకు, పశు వైద్యశాఖ జేడీ గారికి ఫోన్ చేసి వివరించిన ట్లు స్వామి తెలిపారు. పశు వైద్యశాలలో జరుగుతున్న సంఘటనలు ప్రైవేట్ వ్యక్తుల వై ద్యం, హాస్పిటల్లో మందులు పక్కదారి పడుతున్నాయని అధికారులకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. చనిపోయిన ఆవుకి సంబంధించిన రైతు ఎల్లారెడ్డికి న్యాయం చేసి రై తుకు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కా ర్యక్రమంలో రైతులు బొమ్మల ఎల్లారెడ్డి, మెంగని మహేందర్, కనమేని లింగారెడ్డి, దా విరెడ్డి రాజిరెడ్డి, ఈర్ల కనకయ్య, బాల్‌రెడ్డి, దే వేందర్, లక్ష్మణ్, మధు, కృష్ణ పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 9 : మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యగౌడ్ చేపట్టిన సోమవారం చేపట్టిన చలో అసెంబ్లీకి జిల్లాలోని పలువురు మాజీ సర్పంచులు తరలివెళ్లారు. జిల్లాకు చెందిన మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సర్పంచుల జేఏసీ ఉపాధ్యక్షుడు మాట్ల మధుతోపాటు జిల్లాలోని మాజీ సర్పంచులు నీరటి బాబు, గుంటి మధుసూదన్‌రెడ్డిని హైదరాబాద్ సిటీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసుల బలవంతంగా వారిని లాక్కుని హైదరాబాద్ సిటీ పోలీసులు సౌత్‌వెస్ట్ జోన్ సహినాయత్‌గంజ్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కాగా తంగళ్లపల్లిలో పలువురు మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలేశారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం అభినందనీయం

- **మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావుకు హెచ్‌ఎం, ఉపాధ్యాయుల కృతజ్ఞతలు**

బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఉపాధ్యాయులు

ముస్తాబాద్, డిసెంబర్ 9 : అల్పాహారాన్ని అందించేందుకు మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు ముందుకు రావడం అభినందనీయమని మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సోమవారం నుంచి ఆయన సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. పాఠశాల, విద్యార్థుల పక్షాన హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు.

కొదురుపాక కంటి దవాఖానలో ఉచిత ఆపరేషన్లు

బోయినపల్లి, డిసెంబర్ 9: కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో ఇప్పటివరకు 1,495 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేసినట్లు ఆ కంటి దవాఖాన వ్యవస్థాపకుడు ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ వైరాగ్యం రాజలింగం-డాక్టర్ రీటా బహదూర్‌షా దంపతులు చెప్పారు. ఆదివారం ఉదయం నుంచి సాయం త్రం వరకు 33 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేసి సోమవారం వారందరికీ మరోసారి కంటి పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు డాక్టర్లు మాట్లాడుతూ, గ్రామీణ పేదలు ఈ కంటి దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ అనూషరెడ్డి, రిషబ్ కంటి దవాఖాన మేనేజర్ దారవేని తిరుపతి, విజన్ పరిశీలకులు అన్వేశ్, కౌన్సిలర్ పయ్యావుల రాజు. ఓటీ, బీసీఎం సిబ్బంది రాజ్‌కుమార్, పావని, రమేశ్ ఉన్నారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమ్మె నోటీస్

వేములవాడ/వేములవాడ రూరల్, డిసెంబర్ 9: సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమ్మె పదో తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానుండగా సమ్మె నోటీసును సోమవారం వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీకి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 15 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో ఉద్యోగం చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులను పర్మనెంట్ చేయడమే కాకుండా పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ, విద్యాశాఖలో ఉద్యోగాలకు వెయిటేజీ అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. పదో తేదీ మంగళవారం నుంచి సమ్మెకు దిగుతున్నామని, సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక దీక్షకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష జిల్లా సంఘం నాయకులు నగేశ్, ఆకుల శ్రీనివాస్, సవిత, జయ, చైతన్య, సంతోషి తదితరులున్నారు.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనంను వేములవాడ ఎంఈవో బన్నాజీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 9 : మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సోమవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్‌కు సమగ్ర ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ, మండలంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ రెగ్యులరైజేషన్ మినిమమ్ టైం స్కేల్, డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 10 నుంచి జరిగే నిరవధిక సమ్మె నోటీసును ఎంఈవోకు అందజేశామన్నారు. జిల్లా కేంద్రంలో జరగబోయే సమ్మెకు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొంటారన్నారు. ఇక్కడ సమగ్ర శిక్ష ఉద్యోగులున్నారు.

రాజన్నకు పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, డిసెంబర్ 9 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం సోమవారం భక్తులతో రద్దీగా కనిపించింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ గర్భగుడిలో అభిషేక, అన్న, ఆకుల పూజలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వలేదు. కోడె టిక్కెట్ల కోసం భక్తులు దాదాపు గంటపాటు క్యూలో వేచి ఉన్నారు. కోడెమొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామివారి దర్శనంకోసం భక్తులు దాదాపు 2 గంటలపాటు క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, తిరుపతిరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు నూగూరి నరేందర్, నునుగొండ

ఆలయ ప్రాంగణంలో భక్తులు

రాజేందర్ ఏర్పాట్లు చేశారు. వివిధ ఆర్జితసేవల ద్వారా రాజన్నకు సుమారు 19 లక్షల ఆదాయం సమకూరినట్లు,రాజన్నను దాదాపు 40వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189